క్లుప్తంగా

ఖేడ్ ఆర్టీసీ డీఎంగా వీవీఎస్ సుబ్రహ్మణ్యం

నారాయణఖేడ్: ఖేడ్ ఆర్టీసీ డీఎంగా వీవీఎస్ సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఇక్కడ డీఎంగా పనిచేసిన మల్లేశయ్యను వరంగల్ ఆర్టీసీ కార్గో సర్వీసు ఏటీఎంగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చింగిచెర్ల ఆర్టీసీ డిపోలో సహాయ మెకానికల్ ఫోర్మెన్ (ఏఎంఎఫ్)గా పనిచేస్తున్న వీవీఎస్.సుబ్రహ్మణ్యంకు డీఎంగా పదోన్నతి కల్పించారు.

బతుకమ్మకుంట వద్ద ఏర్పాట్ల పరిశీలన



సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: పట్టణంలోని బతుకమ్మ కుంటను సోమవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. మహిళలు బతుకమ్మ ఆడేందుకు భూమి చదును చేయడంతో పాటు తాగునీటి వసతి, స్టేజీ, విద్యుద్ దీపాల ఏర్పాట్లు చేపట్టాలని కమిషనర్ జగ్జీవన్‌ను ఆదేశించారు. బతుకమ్మను వదిలేందుకు కుంట వద్ద మహిళలకు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కౌన్సిలర్లు శంకర్, రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, నాయకులు శంకర్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న న్యాయవాదులు

సంగారెడ్డి టౌన్: నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దసరా సందర్భంగా దుర్గామాతకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల రక్షణ చట్టం, 41 సీఆర్‌పీసీ తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అజయ్‌కుమార్‌కు అభినందనలు



సంగారెడ్డి క్రైమ్: సంగారెడ్డి పట్టణానికి చెందిన పంతం అజయ్‌కుమార్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యాడు. 2024లో జూనియర్ అసిస్టెంట్ కొలువు సాధించి సంగారెడ్డి మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గ్రూప్–2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సివిల్స్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. సోమవారం వారిని కోర్టులో హాజరు పరచగా ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి, ఒకరికి రూ.1500 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్‌పోలీసులు పేర్కొన్నారు.

13 మందికి జరిమానా

సంగారెడ్డి క్రైమ్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా న్యాయస్థానం జరిమానా విధించిన సంఘటన సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ రామకృష్ణారెడ్డి కథనం ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి పట్టణంలోని పాత బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద, బైపాస్‌లోని గుర్రపు బొమ్మ వద్ద నిర్వహించిన తనిఖీల్లో 13మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని సోమవారం సంగారెడ్డి జిల్లా న్యాయస్థానంలో హాజరుపరచగా జిల్లా అదనపు న్యాయమూర్తి షకీల్ అహ్మద్ సిద్దిఖీ ఇద్దరికి రూ. 2000, మరో ఇద్దరికి రూ.1500, మిగతా తొమ్మిది మందికి రూ.1000 చొప్పున జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీస్‌లు పేర్కొన్నారు.

పార్టీల జెండాలు తొలగించండి

కంగ్టి(నారాయణఖేడ్): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎంపీడీఓ సత్తయ్య తెలిపారు. వాహనాల తనిఖీలు నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు చెప్పారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో పార్టీల జెండాలు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు.

సద్దుల సంబురం

జిల్లా వ్యాప్తంగా మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక్కేసి పువ్వేసి చందమామ..చిత్తు చిత్తుల బొమ్మ అంటూ మహిళలు ఆడిపారు. డీజే పాటలకు యువతులు, చిన్నారులు స్టెప్పులు వేసి సందడి చేశారు. అనంతరం సమీప చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.



కంది: బేగంపేట్‌లో బతుకమ్మలతో మహిళలు



కల్హేర్: మాసాన్‌పల్లిలో..



హత్నూర: బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



న్యాల్‌కల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మునిపల్లి: తాటిపల్లిలో..



జిన్నారం రామాలయ ప్రాంగణంలో..



కంగ్టి: బాన్సువాడ గ్రామంలో..



సంగారెడ్డి జోన్: సంబరాల్లో పాల్గొన్న అధికారులు



ఝరాసంగం: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



సదాశివపేట పట్టణం పిన్నమ్మ కుంట వద్ద ..



పుల్‌కల్(అందోల్): ముద్దాయిపేటలో..



తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో..



జహీరాబాద్ టౌన్: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో..

బతుకమ్మ ఘాట్ వద్ద స్వచ్ఛత పనులు

నారాయణఖేడ్: సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఇబ్బందులు లేకుండా ఖేడ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ ఘాట్ల వద్ద స్వచ్ఛతా పనులు చేపట్టారు. రాంమందిర్ సమీపంలోని బతుకమ్మకుంట, శాస్త్రీనగర్, మంగల్‌పేట, చాంద్‌ఖాన్‌పల్లి తదితర చోట్ల బతుకమ్మ ఘాట్ వరకు వెళ్లడానికి ఇరుపక్కల పెరిగిన చెట్ల పొదలను తొలగించారు. ఘాట్ల వద్ద విద్యుద్ దీపాలను ఏర్పాటు చేశారు.



స్వచ్ఛత పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పత్తి తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు

రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ

వట్‌పల్లి(అందోల్): పత్తి తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సంగుపేట రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ అన్నారు. సోమవారం అందోల్ మండలంలోని చింతకుంట గ్రామంలో పత్తి పంటను పరిశీలించగా కాయకుళ్ళు తెగుళ్లను గమనించారు. ప్రతి పంట కాయదశలో ఉన్నప్పుడు వర్షాలు ఎక్కువ పడితే అనేక రకాలైన శిలీంద్రాలు ఆశించి కాయలు కుళ్ళిపోతాయన్నారు. పురుగుల వల్ల ఏర్పడిన రంధ్రాల ద్వారా శిలీంద్రాలు తాయిలోనికి ప్రవేశించి తెగులును కలుగజేస్తాయన్నారు. అధిక తేమతో కూడిన వాతావరణంలో తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడరాదని సూచించారు. మూడు నుంచి నాలుగు పర్యాయాలు 15 రోజుల వ్యవధిలో పది లీటర్ల నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోష మైసిన్ లేదా ప్లాంటామైసిన్ మందును పిచకారి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు సాయిలు, గోపాల్ మల్లేశం, రాములు, లక్ష్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న రాహుల్ విశ్వకర్మ

భక్తిశ్రద్ధలతో మహాభోగ్ భండార్

నారాయణఖేడ్: ఖేడ్ మండలం గౌరారంతండాలో సోమవారం జగదాంబ భవానీమాత, సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ మహాభోగ భండార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భవానీ మాత దీక్షలో ఉన్న రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ కిషన్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తండాలో భవానీమాత, సేవాలాల్ మహరాజ్ విగ్రహాలకు సహాయం అందిస్తానని హామీనిచ్చారు. ప్రతీ ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జీవించాలన్నారు. దీక్షలో మాజీ జెడ్పీటీసీ రవీందర్ నాయక్, కిషన్‌నాయక్, కారోబారి బిక్యా నాయక్, దీక్షాధారులు పాల్గొన్నారు.



భోగ్ భండార్‌లో పాల్గొన్న దీక్షాధారులు, తండావాసులు

కార్మికులకు దుస్తులు పంపిణీ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని నిజాంపూర్ పంచాయతీ కార్మికులకు సోమవారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాధవరెడ్డి సొంత డబ్బులతో దుస్తులను పంపిణీ చేశారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పంచాయతీ కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దుస్తులు పంపిణీ చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

సంగారెడ్డి టౌన్: స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఎంపీడీఓ యాదగిరి అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని రైతు వేదికలో ప్రిసిడెంట్ అధికారులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎన్నికల నిర్వహణకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని, పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ నిర్వహణ, కౌంటింగ్ విషయాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి టౌన్: మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఎన్నికల అధికారులకు శిక్షణ

హత్నూర(సంగారెడ్డి): స్థానిక సంస్థల ఎన్నికలను ప్రిసిడింగ్ అధికారులు సజావుగా నిర్వహించాలని ఎంపీడీఓ శంకర్ అన్నారు. సోమవారం హత్నూర రైతువేదికలో ప్రిసిడింగ్ అధికారులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ నిర్వహణ, కౌంటింగ్ విషయాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ యూసుఫ్, శిక్షకులు ఆకుల నరేంద్ర, పలువురు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

రాయికోడ్ (అందోల్): రాయికోడ్‌లోని రైతు వేదికలో సోమవారం ఎన్నికల సిబ్బందికి స్థానిక ఎన్నికల నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీ ఓఎంఎం. షరీఫ్, ఎంఈఓ మాణెయ్య, మాస్టర్ ట్రైనర్ తులసి రాథోడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నిర్లక్ష్యం వహించొద్దు

జోగిపేట(అందోల్): ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని శిక్షణ అధికారి టీటీలు మాణయ్య, భూమయ్యలు తెలిపారు. అందోల్ మండల కేంద్రం జోగిపేట డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిసైడింగ్ అధికారుల (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు (ఏపీఓ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

12 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు

మునిపల్లి(అందోల్): మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించింది. 3 ఎస్సీ, 5 బీసీ, 4 జనరల్ స్థానాలను ప్రకటించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ ఎస్సీ జనరల్‌గా కేటాయించింది. ఎస్సీ పెద్ద లోడి, మల్లికార్జునపల్లి, లింగంపల్లి. బీసీ బుదేరా, మునిపల్లి, మక్తక్యాసారం, పెద్దగోపులారం, పెద్దచల్మెడ, జనరల్‌గా కంకోల్, ఖమ్మంపల్లి, చిన్నచల్మెడ, తాటిపల్లి ఉన్నాయి.

పటాన్‌చెరు చిన్న మండలం

పటాన్‌చెరు: 19 గ్రామాలతో మండల పరిషత్‌గా కొనసాగిన పటాన్‌చెరు ప్రస్తుత చిన్న మండలముగా నిలిచింది. మండలంలోని మేజర్ గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో మండలంలో కేవలం 3 గ్రామాలు మాత్రమే మిగిలాయి. భానూర్ 14 వార్డులు, క్యాసారం 10 వార్డులు, నందిగామ 12 వార్డులు ఉన్నాయి. భానూర్–1కు బీసీ ఉమెన్, భానూర్ –2కు అన్ రిజర్వ్‌డ్ జనరల్, భానూర్–3కు ఎస్సీ జనరల్, క్యాసారం అన్ రిజర్వ్‌డ్ ఉమెన్, నందిగామకు బీసీ జనరల్ రిజర్వేషన్‌లు ఖరారయ్యాయి.

2కే వాకథాన్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో 2కే వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం ఇన్‌స్పెక్టర్ డాక్టర్ జి.జగన్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్న జగన్నాథ్

ఒడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భావితరాలకు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం శ్రీనివాస్‌నగర్ కాలనీలో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న త్యాగాలను భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ జైపాల్, కార్పొరేటర్‌లు బి.పుష్ప, వి.సింధు రెడ్డి, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు లింగయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు ఐలేష్, పరమేష్, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

సరస్వతీ నమస్తుభ్యం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గామాత భక్తులకు సరస్వతీ దేవీగా దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక అలంకరణ, అభిషేకం, కుంకుమార్చన, మహానైవేద్యం కార్యక్రమాలు నిర్వహించారు. మండపాలు, అలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



నారాయణఖేడ్: సరస్వతీ దేవీగా అమ్మవారు



జహీరాబాద్ టౌన్: సిద్దేశ్వర ఆలయంలో..



మునిపల్లి: ఖమ్మంపల్లిలో..



సంగారెడ్డి టౌన్: సరస్వతీ దేవి అలంకరణలో



సరస్వతి దేవి రూపంలో అమ్మవారు